## విద్యుత్ ఉండని ప్రాంతాలు

దుండిగల్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 33/11 కేవీ నిజాంపేట్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ నిజాంపేట్ ఫీడర్, 11కేవీ శ్రీనివాస కా లనీ ఫీడర్, 11 కేవీ జర్నలిస్ట్ కాలనీ ఫీడర్ , 11 కేవీ భవ్య ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజు నాయక్ తెలిపారు. బాలాజీ వెస్ట్ కౌంటీ, శ్రీనివాస హౌసింగ్ సొసైటీ, బాలాజీ కాలనీ, ఇందిరమ్మ కాలనీ ఫేజ్ – 3, శ్రీనివాస కాలనీ, అఖిలా అబోడే, బాలాజీ మెడోస్, బండారి లేఅవుట్ రోడ్ నం. 4 సీ – 9సీ, జర్నలిస్ట్ కాలనీ, భవ్యాస్ ఆనందం ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 11 కేవీ కేటీఆర్ కాలనీ ఫీడర్ పరిధిలోని కేటీఆర్ కాలనీ, ఏఎన్ఆర్ కాలనీల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు సరఫరాను నిలిపివేస్తున్నామని తెలిపారు.

కుత్బుల్లాపూర్ : పేట్ బషీరాబాద్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఫీడర్ల మరమ్మతుల కోసం విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఏఈ జ్ఞానేశ్వర్ శుక్రవారం తెలిపారు. ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు 11 కేవీ దుర్గా ఎస్టేట్స్ ఫీడర్ పరిధిలో ఎస్టేట్స్ ప్రాంతం, వెన్నలగడ్డ గ్రామం, బజరంగ్ హిల్స్ ప్రాంతం, వసంత విహార్ అపార్ట్‌మెంట్స్ ప్రాంతం ఉదయం 9:30 నుంచి 10 గంటల వరకు, 11 కేవీ గాయత్రి నగర్ ఫీడర్ పరిధిలో గాయత్రి నగర్, గోదావరి హోమ్స్ ఉదయం 10 నుంచి 10:30 గంటల వరకు, 11 కేవీ సెయింట్ ఆన్స్ స్కూల్ ఫీడర్ పరిధిలో సెయింట్ ఆన్స్ స్కూల్ ఏరియా, రెనోవా హాస్పిటల్ ఏరియా, ఎన్‌సీఎల్ కాలనీ ఏరియా, శ్రీన్ అవెన్యూ గేట్ నం.3, మధ్యాహ్నం 3 నుంచి 3:30 గంటల వరకు, 11 కేవీ వైష్ణవి ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలో వైష్ణవి ఎన్‌క్లేవ్, వాన్మాస్ స్క్వేర్, హర్ష హాస్పిటల్ ప్రాంతం, జేజీ బాబు హౌస్ ప్రాంతం, డీ మార్ట్ వెనుక కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 : కొంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. దూలపల్లి ఎస్ఎస్ 11 కేవీ దూలపల్లి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి 3:30 గంటల వరకు సాయిబాబా ఆలయం గాంధీ విగ్రహం గ్రామ పంచాయతీ అయంగరి బేకరీ, రేషన్ షాప్, కృష్ణ నగర్, సంజన బ్లాక్స్ తిము అపార్ట్‌మెంట్స్, ఎస్సీ కాలనీ ఉజ్వల్ స్కూల్, మహాలక్ష్మి లే అవుట్ రిలయన్స్ స్పాట్ పాయింట్లు రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్, దూలపల్లిలోని అష్టోకా అల్మెన్షన్స్, దూలపల్లి ఎస్ఎస్ 11 కేవీ ప్రశాంత్ నగర్ ఫీడర్ పరిధిలోస మయం ఉదయం 9 నుంచి 9:30 వరకు హరియాన జనతా స్వామి పరిశ్రమలు, వెంకట రమణ కాంత, దులపల్లిలోని సరక్,కొంపల్లి ఎస్ఎస్ 11 కేవీ జయభేరి ఫీడర్ పరిధిలో 3 నుంచి 3:30 గంటల వరకు. అశ్విన్ కాలనీ జయభేరి బ్యాంక్ కాలనీ రోడ్, 11 కేవీ నూజివీడు ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 11 గంటల వరకు ప్రభావిత ప్రాంతాలు జయభేరి బ్యాంక్ కాలనీ జయభేరి శివాలయం రోడ్ శ్రీనివాస కాలనీ, 11 కేవీ విఘ్నేశ్వర ఫీడర్ పరిధిలో 10:30 నుంచి 11 గంటల వరకు ప్రభావిత ప్రాంతాలు జయభేరి బ్యాంక్ కాలనీ శివాలయం రోడ్, కేవీఆర్ గార్డెన్ రోడ్ ప్రాంతాలో విత్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

మాదాపూర్ : మరమ్మతుల కారణంగా చందానగర్ సబ్‌స్టేషన్ పరిధిలో అంతరాయం కలుగనుందని ఏఈ దీప్తి తెలిపారు. 11 కేవీ మార్కెట్ ఫీడర్ పరిధిలోని సీఎంతోట, ప్రేమ్ నగర్ బీ –బ్లాక్, హనీఫ్ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు , 11 కేవీ హఫీజ్‌పేట్ ఫీడర్ పరిధిలోని ప్రకాశ్‌నగర్, వినాయక్‌నగర్, అక్షయ ఎలైట్ అపార్ట్‌మెంట్స్ ప్రాం తాల్లో ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు సరఫరా ఉండదు.

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి సెక్షన్ పరిధిలో విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా అంతరాయం ఏర్పడుతుందని ఏఈ చైతన్య తెలిపారు. నేడు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు శేషాద్రి నగర్, వెంకట్రావు నగర్ రోడ్డు, టవర్ లైన్ రోడ్డు, మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు శేషాద్రి నగర్, కాలనీ న్యూ ఎరా పాఠశాల పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదు.

## అందుబాటులో ఉంటూ..సమస్యలు పరిష్కరిస్తాం



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన నాయకులు, వివిధ కాలనీవాసులు

దుండిగల్, ఏప్రిల్ 18: ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్సీ రాజును కార్యాలయంలో కలిశారు. తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు ఆయన దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు వాటిని పరిష్కరించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ సబిహా బేగం

## సకాలంలో పనులు పూర్తిచేయాలి

అల్లాపూర్ : అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలని కార్పొరేటర్ సబిహా బేగం అన్నారు. డివిజన్ పరిధి రాణాప్రతాప్ నగర్‌లో రూ.15 లక్షల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ శుక్రవారం ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ... నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో మాధవాచారి, సాంబయ్య, లింగం, శంకర్, కృష్ణ, రాజయ్య చారి, ప్రసాద్, శేషు, ఓం ప్రకాశ్, రాజేందర్, సత్యనారాయణ, రాందాస్, ముత్యాలు, జి రమేశ్, టి. అనీల్, నయిం, భాగ్యలక్ష్మి, శ్రీదేవి, లావణ్య, యాదమ్మ పాల్గొన్నారు.









## దళితరత్న అవార్డులు అందజేత

కుత్బుల్లాపూర్ : దళితుల అభ్యున్నతి కోసం చేసిన కృషికి గాను తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం ప్రదానం చేసే దళితరత్న అవార్డులకు ఎంపికైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు సామాజిక కార్యకర్తలను శుక్రవారం సాయంత్రం కుత్బుల్లాపూర్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ ప్రదానోత్సవ కార్యక్రమంలో సబ్ డివిజన్ అట్రాసిటీ ( POA) మానిటరింగ్ కమిటీ మెంబర్ మేకల నాగేశ్, దళిత రత్న అవార్డులకు గ్రహీతలు డప్పు రామస్వామి, జోగు వెంకట్, బండ మహేందర్, అమృతయ్య, యు.అబ్రహం, కె.నాగులు, ఉప్పలయ్య, యేసు పాల్గొన్నారు.

## మొరాయిస్తున్న ట్రాఫిక్ సర్వర్లు

కొండాపూర్ : డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ ఉల్లంఘనలలో పట్టుబడిన వాహనదారులు సర్వర్లు పనిచేయకపోవడంతో కౌన్సెలింగ్‌కు తిరుగడం పరిపాటు అయ్యింది. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మాదాపూర్ ట్రాఫిక్ పీఎస్‌లో కొనసాగుతున్న కౌన్సెలింగ్ సెంటర్‌లో మూడు రోజులుగా సర్వర్లు పనిచేయడం లేదు. కౌన్సెలింగ్ కోసం వస్తున్న వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్కొక్కరు ఒక్కో ప్రాంతం నుంచి వస్తుండడం, సర్వర్లు మొరాయిస్తున్న ముందస్తు సమాచారం లేకపోవడంతో తిరుగు ప్రయాణం అవ్వాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. కౌన్సెలింగ్ కోసం వాహనదారులు రెండు, మూడు సార్లు వచ్చిన ఫలితం శూన్యంగానే ఉంటుందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం కౌన్సెలింగ్ కోసం మూడోసారి వచ్చిన వారికి సైతం సోమవారం లేదా మంగళవారం రావాలంటూ ట్రాఫిక్ పోలీసులు సూచించినట్టు సమాచారం.

## విద్యార్థులకు అపాయం జరిగితే ఊరుకోం

మాదాపూర్ : విద్యార్థులకు అపాయం జరిగితే ఊరుకోమని ఏఐఎఫ్‌డీఎస్, బీఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఓ కళాశాల వద్ద నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. మార్చి 30 తర్వాత సెలవులు ప్రకటించిన సదరు యాజమాన్యం చదువు పేరుతో సెలవులు ఇవ్వకుండా ఉన్నది. విద్యార్థులు 100 కి కాల్ చేసి సూసైడ్ చేసుకుంటామని చెప్పున్నారు. దీంతో పోలీసు అధికారులు అక్కడికి రావడంతో విద్యార్థులను పంపిస్తామని చెప్పకుండా రిజల్ట్ ముందు రోజు పంపిస్తామని చెబుతున్నారు. దీంతో విద్యార్థులకు ఎటువంటి హాని కలిగిన కళాశాలపై చర్యలు తీసుకుంటామని ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి తెలిపారు.




## మున్సిపల్ కార్మికులపై వివక్ష



దుండిగల్ : మున్సిపల్ కార్మికులపై ప్రభుత్వం వివక్ష చూపుతున్నదని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పాలబిందెల శ్రీనివాస్ అన్నారు. జీతాలు సకాలంలో అందకపోవడంతో శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట వార్డ్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. శ్రీనివాస్ హాజరయ్యారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు దుర్గయ్య, యాదయ్య, నర్సమ్మ, సత్తమ్మ, యాదమ్మ, పుష్పమ్మ, కృష్ణ, రాజు, నాగయ్య, జీతయ్య పాల్గొన్నారు.



కొండాపూర్ : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మాదాపూర్‌లోని శిల్పారామంలో నృత్యకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. న్యూ జెర్సీ నుంచి విచ్చేసిన కూచిపూడి కళాకారిణి నీలిమ రాజు కృష్ణ పంచకం, నారాయణీయం, వీక్షేదా దేవ దేవం ప్రదర్శించి మెప్పించారు. సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ నాట్య గురువు పద్మ కల్యాణ్ శిష్య బృందం కూచిపూడి ప్రదర్శనలో మూషిక వాహనం, గంధము పూయరుగా, జనుత శబ్దం, చిన్న వినాయక కౌతం, జయ జయ దుర్గే, నీల మేఘ శరీర, దశావతారం అంశాలను కృతిక, కుందన, శాన్విక , శ్రీలత, సహస్ర, వన్య, నేత్ర, ఉష శ్రీ, సాహితి , ఆశ్రిత, చక్రికా, రిధి ప్రదర్శించారు.

## గుడ్‌ఫ్రైడే.. ప్రార్థనలు



మియాపూర్ : గుడ్‌ఫ్రైడేను పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జెరూసలేం చర్చిలో శుక్రవారం సాయంత్రం ప్రార్థనల్లో డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి సతీశ్‌రావు, పాస్టర్ రాజు పాల్గొన్నారు.

మాదాపూర్ / కొండాపూర్ : కల్వరి టెంపుల్‌లో గుడ్ ఫ్రైడే ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. లో దైవజనులు, డా పి. సతీశ్ కుమార్ పాల్గొన్నారు. క్లినిక్ , ఉచిత మందులు వంటివి అందుబాటులో ఉంచారు. చందానగర్ డివైన్ మెర్సీ చర్చిలో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఏసుక్రీస్తు జీవిత చరిత్రను వివరించేలా ప్రదర్శించిన యేసు చరిత్ర నాటకం అద్భుతంగా సాగింది.


## ఎల్వోసీ అందజేత



బాధిత కుటుంబసభ్యులకు ఎల్వోసీ అందజేస్తున్న కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు

కుత్బుల్లాపూర్ : నిరుపేదలకు మంచి వైద్యాన్ని అందించడంలో సీఎం సహాయ నిధి ఉపయోగపడుతుందని బీఆర్ఎస్ శ్రేణులు, జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం ప్రాంతానికి చెందిన ఆకుల ధనుష్ గౌడ్ తండ్రి జుగల్ కిషన్, జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన ఫర్హానా బేగం భర్త మహమ్మద్ ఫైజుద్దీన్ ఆరోగ్య పరిస్థితి బాగాలేదని బీఆర్ఎస్ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ను ఆశ్రయించగా ఒక్కొక్కరికి రూ.1.50 లక్షల చొప్పున ఎల్వోసీ మంజూరు చేయించారు. శుక్రవారం చింతల్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో గాజుల రామారం, జగద్గిరిగుట్ట డివిజన్ల ప్రజాప్రతినిధులు, డివిజన్ల అధ్యక్షులు, నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, విజయ్ రాంరెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీ వేంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణుయాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడుఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, అజం, నాగరాజు పాల్గొన్నారు.

## సమగ్రాభివృద్ధికి కృషి



బాలానగర్ : విటల్ ఎన్‌క్లేవ్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. శుక్రవారం విట్టల్ ఎన్‌క్లేవ్‌లో సొంతనిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఆయన ప్రారంభించారు. కాలనీ వాసులందరికీ సెక్యూరిటీగా ఉండేందుకు కెమెరాలు ఏర్పాటు చేయించినట్లు పేర్కొన్నారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను జలమండలి అధికారులకు తెలియజేసి పూర్తిచేసేలా జాగ్రత్తలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జలమండలి అధికారుల నిర్లక్ష్యానికి ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లేశ్ యాదవ్, ఏడు కొండలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అభినందనీయం



బాలానగర్ : చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం శోభన సెంటర్ వద్ద చలివేంద్రాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. కార్యక్రమంలో లక్ష్మీ నారాయణ, బండారు శివ కుమార్, నాగేశ్వరరావు, మండడి సుధాకర్ రెడ్డి, ఎండీ ఖాజా, రంగంపేట శ్రీనివాస్ ముదిరాజ్, రాజేశ్ గౌడ్, సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించి దాడి చేసిన వారిపై కేసు

కుత్బుల్లాపూర్ : కులం పేరుతో దూషిస్తూ దాడి చేసిన ఆరుగురిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైన ఘటన పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గుండ్ల పోచంపల్లి ప్రాంతానికి చెందిన జి.కిరణ్ యాదవ్ తన భార్య వినితలకు కుటుంబ కలహాలతో కొన్ని రోజుల నుంచి విడాకుల విషయంపై సికింద్రాబాద్ ఫ్యామిలీ కోర్టులో దాఖలు చేసుకున్నారు. ఈ విషయంలో రాజీ కుదురించేందుకు బాధితురాలు వినిత తన స్నేహితురాలైన అనీషాకు తెలిపింది. అనీషా సోదరుడు అఫ్జల్‌గంజ్ ఉస్మాన్‌సాహి ప్రాంతానికి చెందిన జె.తరుణ్ కుమార్‌కు విషయాన్ని తెలుపడంతో ఇద్దరి మధ్య రాజీ కుదిరించేందుకు గుండ్ల పోచంపల్లి లోని కిరణ్ యాదవ్ ఇంటికి మార్చి 26న రాత్రి వెళ్లాడు. ఆ సమయంలో కిరణ్ యాదవ్‌తో పాటు తన అనుచరుడు కలిసి తరుణ్ కుమార్‌పై కట్టెలతో అ దాడి చేస్తూ..కులం పేరుతో దూషిస్తూ సెల్ ఫోన్‌లో వీడియో తీసుకుంటూ కొట్టారు. బాధితుడు దవాఖానలో చికిత్స పొందిన అనంతరం ఆలస్యంగా ఈ నెల 13న పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కిరణ్ యాదవ్‌తో పాటు మరో ఐదుగురు తన అనుచరులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పిల్లలంటే ప్రాణం.. మనసు వెన్నలాంటిది

జీడిమెట్ల : పిల్లలంటే ప్రాణం.. మనసు వెన్నలాంటిది. ఇద్దరు పిల్లలకు ఉన్న కండ్ల సమస్యతో పాటు తనకున్న మానసిక వ్యాధితో దురాఘతానికి పాల్పడింది. ఈ ఘటనపై స్థానికులు, ఇంటి పనిమనిషి, సెక్యూరిటీ సిబ్బంది వివరాలు ఇలా ఉన్నాయి. పిల్లలపై తేజస్వినికి విపరీతమైన ప్రేమ. కంటికి రెప్పలా చూసుకునేది. అలాంటిది కసాయిగా మారి దారుణంగా ఎందుకు చంపింది ? అసలు కారణం ఏమిటీ ? తేజస్విని మానసిక పరిస్థితే కారణమా ! గురువారం జీడిమెట్ల పీఎస్ పరిధిలోని బాలాజీ లే అవుట్ లో తల్లి ఇద్దరు కుమారులను వేట కొడవలితో అతి దారుణంగా హతమార్చి, తాను అపార్ట్‌మెంట్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న విషయం పాఠకులకు విదితమే. ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన గాంధ్ర వెంకటేశ్వరరెడ్డికి తేజస్వినితో వివా హం జరిగింది. వీరికి అశీశ్ రెడ్డి (7), హర్షిత్ రెడ్డి (5) ఇద్దరు కుమారులు. వెంకటేశ్వరరెడ్డి నాలుగేండ్లుగా గ్రాన్యూల్స్ పరిశ్రమలో పని చేస్తున్నారు. తేజస్వినికి అతిగా కోపం.. ఎవరితో కలుపుగోలుగా ఉండదు. తేజస్విని అపార్ట్‌మెంట్‌లోని ఎవరితో సరిగా మాట్లాడేది కాదు. ఆమె కోపంగా ఉండడంతో ఎవరూ మాట్లాడించే సాహసం చేసేవారు కాదు. ఆమె మాట్లాడిస్తే తప్పా ఎవరం మాట్లాడే వారం కాదు అని అపార్ట్‌మెంట్ వాసులు చెప్తున్నారు. ప్రస్తుతం పిల్లల కండ్ల సమస్య, మానసిక స్థితితో ఇంత దారుణానికి ఒడిగట్టిందా.. కొన్నేండ్లుగా తేజస్విని మానసిక పరిస్థితి సరిగా లేనట్లు తెలుస్తున్నది. ఇంట్లో వేట కొడవలి లాంటి ఆయుధాన్ని బట్టి చూస్తే ఆమె ముందుగానే ప్లాన్ వేసుకున్నట్లుగా అర్థం అవుతున్నది. ఆమె అనుకున్నట్లుగానే ముందుగానే వేట కొడవలి తీసుకొచ్చి ఇంట్లో పెట్టుకున్నట్లు తెలుస్తున్నది.

## యువకుడి ఆత్మహత్య

మూసాపేట : ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కూకట్‌పల్లి పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహమ్మద్‌పాషా, చాంద్, చోటు (25) అన్నదమ్ములు మూసాపేట పరిధి హబీబ్‌నగర్‌లో ఉంటున్నారు. చోటు నిజాంపేటలోని బేకరీలో పనిచేస్తున్నాడు. కొంతకాలంగా వెన్నెముక, కుడిచేయి కండరాల నొప్పి ఉండడంతో డ్యూటీ మానేసి చికిత్స పొందుతున్నాడు. 25న పెండ్లి నిశ్చయించారు. శుక్రవారం ఎవరూ లేని సమయంలో రెండో అంతస్తులోని తన గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోదరులు గమనించి స్థానిక దవాఖానకు తరలించారు. అప్పటికే చోటు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి అన్న పాషా అనారోగ్య కారణాలతో చోటు ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఫిర్యాదులో తెలిపాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడిగా అంజిబాబు




కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి నియోజకవర్గం బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని అధ్యక్షుడిగా బసవ అంజిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేపీహెచ్‌బీ కాలనీ లో నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ చైర్మన్‌గా యు.శివప్రసాద్, లీగల్ అడ్వైజర్ గా బి. కమలాకర్ రావు, అడ్వైజర్లుగా వీరస్వామి, విద్యా వెంకట్, శివకుమార్, రామబ్రహ్మం, లింగయ్య, బుచ్చయ్యలు, గౌరవాధ్యక్షుడిగా రామస్వామి, అధ్యక్షుడిగా బి. అంజిబాబు, ఉపాధ్యక్షులుగా కోటేశ్వరరావు, జి.కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా డి.రమేశ్, జాయింట్ సెక్రటరీలుగా తుల్జారాం, శ్యామ్, మహబూబ్ (కచిన్), ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వై. రాజు, సత్తార్, మేక కోటేశ్వరరావు, కోశాధికారిగా విద్యా అశోక్, కార్యవర్గ సభ్యులుగా పీఎన్ శ్రీనివాస్, మోహన్, గోపాల్, పాండు చారి, సంతోష శర్మ, సలీం, సాంబయ్య, శ్రీనివాస్ ఎన్నికయ్యారు.



మియాపూర్ : కార్మికుల సేవలు వెలకట్టలేనివని సత్‌సేవ సంస్కృతి ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. వివేకానంద డివిజన్లో పారిశుధ్య కార్మికులను సన్మానించి, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, కార్యదర్శి రామ్మోహన్ రా వు, సలహాదారులు మహేశ్ గౌడ్, సభ్యులు సాయి, సుహాస్, నరేశ్, జర్నలిస్ట్ నాగరాజు యాదవ్, ఎల్లకొండ జయకుమార్ గుప్తా, హరి పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that, my client lost original registered sale Deed document bearing No: 3005/2007-08 dated: 08-10-2007. Therefore, the public in general are hereby informed that, in case of anybody traced the above mentioned document, kindly inform to me and hand over the document at the address below.

Sd/- **K.P. SARADHI**
Advocate
OFF.: Flat No. 102, 1st Floor, Temple View Residency, Opp. Bata Showroom, Beside Lane of Auto Gas Station, Lakdikapul, Hyderabad-500 004.
**Cell No. 9246374879.**